LV Prasad Eye Institute

# రెటినోబ్లాస్టోమా : ఒక కళాత్మక వ్యక్తీకరణ
# రెండవ ఎడిషనుకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్న ఎల్విపిఇఐ

- రెటినోబ్లాస్టోమా: ఒక కళాత్మక వ్యక్తీకరణ అనేది పిల్లలలో ప్రాణహాని మరియు దృష్టిహాని కలిగించే రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ గురించి అవగాహన పెంచడానికి ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిర్వహించే ద్వైవార్షిక కార్యక్రమం
- ఇది 2021 సంవత్సరంలో విజయవాడలోని ఎల్విపిఇఐ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణంచే ప్రారంభించబడింది.
- ఈ సంవత్సరం ఇది రెండవ ఎడిషన్. ఈ ఎడిషనుకు దర్పణ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సాంకేతిక భాగస్వామి.
- ఇతివృత్తం: రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరు త్వరిత నిర్ధారణ మరియు చికిత్స ప్రాముఖ్యతను ఉద్ఘాటిస్తూ, దానినుంచి విముక్తులైనవారి మరియు వారి కుటుంబాల పటిష్టమైన స్ఫూర్తిని ప్రస్తుతించడం.
- ఎవరు పాల్గొనవచ్చు: నృత్యం, సంగీతం, పాట, నాటకం, పద్యాలు లేదా మరే ఇతర మాధ్యమం రూపంలోనైనా ప్రదర్శన కళల ఔత్సాహికుల నుండి ఎంట్రీలు ఆహ్వానించబడుతున్నాయి.
- ఫార్మాట్: ఇతివృత్త సంబంధితమైన ఒక మూడు నిమిషాల విడియో/ఆడియో ప్రదర్శనను పంపండి.
- పంపడానికి ఆఖరు తేదీ: అక్టోబర్ 31, 2023.

**పత్రికా ప్రకటన**

పిల్లలలో అత్యంత సాధారణ కంటి కాన్సరు రెటినోబ్లాస్టోమా. ఇది చాలా సాధారణంగా (90%) మూడు సంవత్సరాలకన్నా చిన్నపిల్లలను ప్రభావితం చేస్తుంది. కణితిని త్వరితంగా గుర్తించగలిగితే దీనిని నయం చేయవచ్చు. పిల్లల కంటి కాన్సర్ కేసులలో 20 నుంచి 25% భారతదేశంలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50% కేసులలో రోగులు ఆలస్యంగా గుర్తించడం మరియు అసమగ్ర చికిత్స కారణంగా తమ ప్రాణాలను కోల్పోతున్నారు.

'కళ' ఒక శక్తివంతమైన వ్యక్తీకరణ మాధ్యమం మరియు మనస్సు, శరీరం, మరియు ఆత్మలకు సంతృప్తిని ఇస్తుంది. దర్పణ అకాడమీ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ సహకారంతో విజయవాడలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం 'రెటినోబ్లాస్టోమా: ఒక కళాత్మక వ్యక్తీకరణ' రెండవ ఎడిషనును నిర్వహిస్తున్నది.

"రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ కేవలం చూపుకు హాని కలిగించడమే కాకుండా, ప్రాణహానికూడా కలిగిస్తుంది. ఇది నవజాత శిశువులలో, పిల్లలలో మరియు వయోజనులలో సంభవించవచ్చు. త్వరగా గుర్తించి, సముచితంగా చికిత్స చేస్తే, మనం వ్యక్తి చూపును, కంటిని మరియు జీవితాన్ని రక్షించగలుగుతాము. భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా కంటి కాన్సర్ సంభావ్యత ప్రతి సంవత్సరం పెరుగుతున్నదని ఇటీవలి అధ్యయనాలు

సూచిస్తున్నాయి. చిన్నపిల్లలలో కంటి కాన్సర్ త్వరిత గుర్తింపు మరియు చికిత్సగురించి అవగాహన పెంచడానికి 'రెటినోబ్లాస్టోమా: ఒక కళాత్మక వ్యక్తీకరణ' ఒక ముఖ్యమైన చొరవ," అన్నారు డా అనసూవ గంగూలీ కపూర్, అధిపతి, హిమ బిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్, ఎల్వీపిఇఐ విజయవాడ. అన్ని రకాల కంటి కాన్సర్ల సమగ్ర చికిత్స అందిస్తున్న ఒకే ఒక ప్రత్యేక సౌకర్యం హిమ బిందు యలమంచిలి సెంటర్ ఫర్ ఐ కాన్సర్.

కాన్సర్ వ్యాధి కేవలం రోగికే కాకుండా, మొత్తం కుటుంబానికి చాలా బాధ కలిగించేది మరియు విధ్వంసకారి. ఇది, ముఖ్యంగా పిల్లలకు జరిగినప్పుడు మరింత ఎక్కువగా, గణనీయమైన శారీరిక మరియు మానసిక ఘాతాన్ని కలిగిస్తుంది. నిర్ధారణ జరిగినప్పటినుంచి, చికిత్స సమయంలో, ఆ తరువాత కోలుకునే మార్గంలో రెటినోబ్లాస్టోమా ఉన్న బిడ్డ మరియు వాటి కుటుంబం వివిధ భావోద్వేదాలను – భయం, దుఖం, నొప్పి, అనిశ్చితి, స్వాస్థ్యశక్తి, దృఢత, పట్టుదల, స్థిరత్వం, ధైర్యం, సంకల్పం, మద్దతు, ఆనందం, విజయం మొదలైనవి అనుభవిస్తారు.

ఈ ఇతివృత్తంపై నాట్యం, సంగీతం, పాట, నాటకం, కవిత్వం, లేదా ఏ ఇతర మాధ్యమంలోనైనా ఒక మూడు నిమిషాల ఇతివృత్త విడియో లేదా ఆడియో ప్రదర్శనను పంపడంద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తిపర, ఔత్సాహిక, వర్ధమాన కళాకారులను కారణ-సంబంధిత పోటీలో పాల్గొనడానికి ఎల్వీపిఇఐ ఆహ్వానిస్తున్నది. ప్రదర్శన ముఖ్యంగా త్వరిత నిర్ధారణ మరియు చికిత్స ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, రెటినోబ్లాస్టోమా కంటి కాన్సరు విముక్తుల మరియు వారి కుటుంబాల పటిష్టమైన స్పూర్తిని హైలైట్ చెయ్యాలి.

పోటీలో నాలుగు శ్రేణులు ఉన్నాయి: 6 ఏళ్లు మరియు తక్కువ వయసువారు | 7-11 ఏళ్లు | 12-16 ఏళ్లు | 18 ఏళ్లు మరియు అంతకు పైబడినవారు. ఎంట్రీలను పంపడానికి ఆఖరు తేదీ 2023 అక్టోబర్ 31.

స్వీకరించిన అన్ని ఎంట్రీలను దర్పణ అకాడమీ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫాకల్టీ సమీక్షిస్తారు. ప్రతి శ్రేణిలో, మూడు ఉత్తమమైన కళాకృతులు ఎంపిక చేయబడతాయి. నవంబర్ 2023లో విజయవాడలో ఒక నిధిసేకరణ సమ్మేళనం నిర్వహిస్తారు. ఇందులో ప్రతి శ్రేణిలోని ఉత్తమ ప్రదర్శనకారులు ప్రదర్శనకై ఆహ్వానించబడతారు.

నమూనా విడియో_1: https://www.youtube.com/watch?v=O_hxC1uSZgI
నమూనా విడియో_2: https://www.youtube.com/watch?v=seuXT7y2t7Q
పంపడానికి లింక్: https://onlineform.lvpei.org/booking-engine-artistic-submission/
మరింత తెలుసుకోండి: https://retinoblastoma2023.lvpei.org/

**'రెటినోబ్లాస్టోమా – ఒక కళాత్మక వ్యక్తీకరణ' మొదటి ఎడిషన్:** రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే 'రెటినోబ్లాస్టోమా – ఒక కళాత్మక వ్యక్తీకరణ' మొదటి ఎడిషన్ 2021 సంవత్సరంలో నిర్వహించబడింది. ఇది పిల్లలలో ప్రాణహాని మరియు దృష్టిహాని కలిగించే రెటినోబ్లాస్టోమా కంటి కాన్సర్ గురించి అవగాహన పెంచడానికి ఎల్వీపిఇఐ

విజయవాడ నిర్వహిస్తున్న కార్యక్రమం. మొదటి ఎడిషన్ సాంకేతిక భాగస్వామి శాంతినికేతన్ కళా భవన్ ప్రక్తోని. పాల్గొన్నవారు కంటి కాన్సరుతో పోరాడుతున్న కుటుంబాల భావోద్వేదాలు మరియు స్ఫూర్తి, కంటి కాన్సర్ లక్షణాలు మరియు త్వరిత నిర్ధారణ ప్రాముఖ్యతలను చిత్రిస్తూ, కాగితం లేదా కాన్వాసుపై చిత్రలేఖనం, శిల్పాలు, ఒరిగామీ మొదలైన తమ కళాకృతిని పంపించారు. గెలిచిన ఎంట్రీలు ఎల్విపిఇఐ విజయవాడ ప్రాంగణంలోని ఆంకాలజీ విభాగంలో ఉన్న "హీలింగ్ త్రూ ఆర్ట్ కారిడార్"లో ఉంచారు. కంటి కాన్సరుతో పోరాడుతున్న కుటుంబాలలో అవగాహన మరియు విశ్వాసాన్ని పెంచడంలో కార్యక్రమం విజయవంతమయింది.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 280+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.